


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 5 డిసెంబర్ 2024 4 పేజీలు




### ప్రతి ఒక్కరు మొక్కలను నాటి

# సంరక్షించుకోవాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ప్రతీ ఒక్కరు అటవీ ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడంతో పాటు, మొక్కలను నాటి సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు లో భాగంగా ప్రపంచ వన్యప్రాణీ దినోత్సవం సందర్భంగా మాచారెడ్డి రిజర్వ్ ఫారెస్ట్, చుక్కాపూర్ యందు "వనదర్శిని" కార్యక్రమం ను మాచారెడ్డి హైస్కూల్ విద్యార్థులతో మాచారెడ్డి రేంజ్ పరిధిలో లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగిస్తూ, అటవీ ప్రాముఖ్యత గురించి విద్యార్థి దశ నుండి తెలుసుకోవడంతో పాటు ప్రతీ విద్యార్థి ఒక్కో మొక్కను నాటి సంరక్షించుకోవాలని తెలిపారు. ప్రత్య క్షంగా నేర్చుకొన్న విషయాలను తోటి విద్యార్థులకు వివరి ంచాలని తెలిపారు. పర్యావరణ సమ తుల్యం కావడానికి అడ వుల పెంపకం అవసరమని తెలిపారు. అడవుల ప్రాముఖ్యత, గ్రహా లు, జీవరాసుల పై విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉత్సాహంగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, సంపద వంటి అంశాలపై వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారిణి భోగ నిఖిత మాట్లాడుతూ., ఆహారపు గొలుసు సరిగా ఉండాల ంటే వృక్షాలు, వన్యప్రాణి ఎంతో అవసరమని అన్నారు. అడవిలో మంటలు చెలరేగకుండ అటవీ సంపదను కాపాడేందుకు సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకోవడం, అప్రమత్తంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల వారికి అటవీ సంపదను అందించేం దుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడంతో పాటు అనేక అవగాహన (మిగతా 2లో)




# కౌన్సిలర్ పదవికి రాజీనామా

### - రాజీనామా పత్రాన్ని ఆర్డీఓ కి అందచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం

### - అవినీతికి తావు లేకుండా గత నాలుగు సంవత్సరాలుగా పరిపాలించా

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. తన వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్టు రాజీనామా పత్రాన్ని స్థానిక ఆర్డీఓ మన్నే ప్రభాకర్‌కు (మిగతా 2లో)




# చెక్కులను పంపిణి చేసిన జుక్కల్ ఎమ్మెల్యే

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మండలానికి సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు. అదేవిదంగా పెద్ద కొడప్గల్ మండలం కస్లబాద్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., ప్రజా ప్రభుత్వం ఏర్పడి విజవంతంగా సంవత్సరం పూర్తి అయ్యిందని అన్నారు. పేద ప్రజలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పరిపాలన కొనసాగిందని చెప్పారు. ఈ ఏడాది కాలంలో జుక్కల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అదేవిధంగా రాబోయే రోజుల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గాలకు ధీటుగా జుక్కల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల తర్వాత బిచ్కుంద మున్సిపాలిటీ ప్రకటన వెలువడుతుందని చెప్పారు. అదేవిధంగా బిచ్కుంద చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని తెలియజేశారు. మద్నూర్ నుండి రుద్రూర్ మీదగా బోధన్ వరకు 161బిబి నేషనల్ హైవే నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో జుక్కల్ నియోజకవర్గాన్ని రెవిన్యూ డివిజన్ గా అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు. లెండి, నాగమడుగు ప్రాజె క్టులు ఏడాది కాలంలో పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తామని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం పెద్ద కొడప్గల్ మండలం పోచారం గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ చౌకధర దుకాణాన్ని (రేషన్ షాప్ ) ప్రారంభించారు.





# శిథిలావస్థలో ఉన్న భవనంను పరిశీలించిన కలెక్టర్



**సూర్య, కామారెడ్డి బ్యూరో**

మాచారెడ్డి మండల కేంద్రం ఏం.పి.డి.ఒ. కాంప్లెక్స్‌లోని శిథిలా వస్థలో ఉన్న భవనంను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఆ భవన స్థానంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించ డానికి పరిశీలన చేసినట్లు అధి కారులు తెలిపారు. అనంతరం మాచారెడ్డి (మిగతా 2లో)

# ఆశ వర్కర్లకు ఫిక్సడ్ వేతనాలు ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్

సూర్య కామారెడ్డి 2లో



# ఆశ వర్కర్లకు ఫిక్సడ్ వేతనాలు ఇవ్వాలి

**సూర్య కామారెడ్డి**

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయలు పిక్సిడ్ వేతనం నిర్ణయించాలి.ఉద్యోగ భద్రత కల్పించాలిఅని సిఐటి యూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం ? 18 వేల రూపాయలు ఇవ్వాలని తదితరు సమస్యలు కోఠిలో జరిగిన ధర్నాలో పరిష్కరించాలని కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాన్ని తగిన ప్రతిపాదనలు పంపి విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ తొమిదిన ఆశా వర్కర్ల నిర్వహిక సమ్మెను విరమించారు వై అంశాలు ప్రింటెడ్ రిజిస్ట్రేషన్ మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి గత 15 రోజుల సమ్మె కాంగ్రెస్



ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపరిచిన హామీలు విభజన చలో కోఠి లో కమిషనర్ గారు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలి ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ నిర్మించాలి ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలి పండుగ సెలవులు కల్పించాలి. ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనం పాటు కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి ఆశల 6నెలల వేతనం కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి ఏఎన్ఎం పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం జీఎం పోస్టుల ప్రమోషన్ కల్పించాలి వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలి గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రస్తుత సెలవులు కనిపిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి వెంటనే చెల్లించాలి 2002 2003 20024 సం" ఎప్పుడో సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి జిల్లా అధికారులు ఆశలతో స్కూటీమ్ డబ్బులను మోపించకూడదని పైనుండి నిర్దిష్టమైన సర్కులర్ జార్జ్ చేయాలలి ఇప్పటివరకు లేని హాస్పిటల్లో వెంటనే ఆశలకు రెస్టు ఏర్పాటు చేయాలి పార్థుశేఖర గైడెన్స్కు భిన్నంగా ఏఎంసీ పిఎంసి కథ తదితర టార్గెట్స్ పెట్టే విధానం రద్దు చేయాలి తగ్గించాలి ఆర్థిష్టకం లేని పనులు చేయించే రాదు అని వారు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో కే రాజనర్సు సిఐటి జిల్లా నాయకులు ఆశా వర్కర్స్ యూనియన్అధ్యక్షులు ఇంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశ్రీ నాయకులు గంగవని నశ్రీం కామేశ్వరి. మమత.పద్మ శశికళ కవిత భాగ్యలక్ష్మి అనిత సావిత్రి సుజాత అమల విజయ మంజుల స్వరూప తదితరులు పాల్గొన్నరు.

# హిందువులు అందరూ ఐక్యంగా ఉండాలి.

**- భవిష్యత్ తరాల కోసం ఒక్కో జంట ముగ్గురు పిల్లలను కనాలి - వేల మందికి అన్నం పెట్టే ఇస్కాన్ సంస్థను నిషేధించాలని చూస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం**

**-సామాజిక కార్యకర్త శివ కుమార్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కామారెడ్డి హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జేపీఎన్ విగ్రహం నుండి కొత్త బస్ స్టాండు వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త శివ కుమార్ మాట్లాడుతూ., ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులపై రోజు ఏదో ఒక చోట దాడులు జరుగుతూనే ఉన్నాయని ఇలాంటివి భవిష్యత్తులో పెరగొద్దు



అంటే హిందువులు అందరూ ఐక్యంగా ఉండాలని అన్నారు. హిందువుల సంఖ్య రోజు రోజుకు తగ్గుతుందని భవిష్యత్ తరాల కోసం ఒక్కో జంట ముగ్గురు పిల్లలను కనాలని అన్నారు. ఇప్పుడు హిందువులు ఐక్యంగా లేకపోతే దేశ విభజన నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయనీ వాపోయారు. కరోనా సమయాల్లో బంగ్లాదేశ్ లో అనేక సహాయక చర్యలు చేపట్టడమే కాక వేళ మందికి అన్నం పెట్టే ఇస్కాన్ సంస్థను బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధించాలని చూస్తుందని అన్నారు. నోబోల్ అవార్డు గ్రహీత యూసఫ్ పాలనలో హిందువులపై దాడులు ఎక్కువయ్యాయని ఆయన నోబుల్ అవార్డును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందువులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగని వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.

**- మెక్కా సాయిమాదిగ ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు.**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖభర్దార్. తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి మాదిగ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ., 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగని, వర్గీకరణను వ్యతిరేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు. మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ బాన్సువాడ ఎస్సి హాస్టల్ అధ్యక్షులు గంగాధర్, నాయకులు శ్రీకాంత్, రవి, సాయిలు, మనోజు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన- విజయోత్సవాలు

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ అధ్యక్షతన ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా ఈనెల 1 నుండి 9 తారీకు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో వివిధ ప్రభుత్వ పథకాలు,సాధించిన విజయాలు గురించి వివరించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి అవగాహన పెంపొందించుకోవాలని సమాజం పట్ల బాధ్యతయుతంగా మెలగాలని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వాటి ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.విశ్వప్రసాద్, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ. సుధాకర్,యూజీసీ కోఆర్డినేటర్ డాక్టర్ గణేష్, డాక్టర్ జి. శ్రీనివాసరావు, డాక్టర్.రాజ్ గంభీర్, డాక్టర్ శారద,,డాక్టర్ తిరుమల మల్హార్, కోరే శ్రీనివాస్, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, పర్వీన్ ఫాతిమా, శ్రీలత,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపశమన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు పర్యవరణపై అవగాహన కలిగి ఉండాలని, భావి తరాల వారికి సమతుల్య వాతావరణం అందించేందుకు పూర్వీకులు మొక్కలు నాటి సంరక్షించేవారని తెలిపారు. రేంజ్ ఆఫీసర్ దివ్య మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా వనదర్శిణి కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహిస్తున్నామని, మొక్కల పెంపకం, వన్య ప్రాణుల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ సంవత్సరం ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రం కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ గోపి బాబు, మచారెడ్డి, కామారెడ్డి అటవీ సిబ్బంది, స్కూల్ టీచర్లు, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ పదవికి రాజీనామా

(మొదటి పేజి తరువాయి)

బుధవారం అందచేశారు...అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా అవినీతి లేకుండా నిస్వార్థంగా పని చేసాను అని అన్నారు.. ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , బస్ స్టాండ్, చిల్డ్రన్ పార్క్, సెంటర్ లైటింగ్, 32 కమ్యూనిటీ హాల్లు, వైకుంఠ ధామం, వైకుంఠ రథం, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, బస్తీ దవాఖానాలు, వంటి అభివృద్ధి పనులు అన్ని తన హయాంలో చేసాను అని తెలిపారు ఎల్లారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డాను గత నాలుగున్నర సంవత్సర కాలంలో అవినీతికి తావు లేకుండా పని చేసాను అని అన్నారు.. మున్సిపల్ చైర్మన్ గా వున్నప్పుడు నాకు సహకరించిన పారిశుద్ధ్య కార్మికులకు,ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని శాఖల అధికారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, మీడియా మిత్రులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితావెంకట్రాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ గంగారెడ్డి, శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సంతోష్, వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట సాయిలు, రెపల్లెవాడ మాజీ సర్పంచ్ దుద్దుల సాయిరాం,, హైమద్, కాశిరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న భవనంను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

మెయిన్ రోడ్డులో చెత్త వేయడం ద్వారా చెత్త కుప్ప పేరుకుకొని పోయింది. అట్టి విషయంలో జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు సజావుగా జరుపాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాల్ని నిరంతరంగా ప్రతీ రోజూ నిర్వహించాలని, రోడ్లపై చెత్త కనబడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ గోపి బాబు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**సూర్య- బిక్కనూరు**

మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అద్యక్షుడిగా కర్రోల్ల రాజు, అధికార ప్రతినిధిగా చల్మెడ కుమార్, ఉపాధ్యక్షులుగా దోమకొండ ప్రశాంత్, పరుశురాం ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కార్యదర్శిగా రాకేష్,ప్రచార కార్యదర్శిగా సురేష్ చిన్న స్వామి,కార్యవర్గ సభ్యులుగా సురేందర్,గోసు రాము,ఉప్పల రాజు,చెట్లపల్లి వేణు, సూరారం దినేష్,తమ్మగల్ల బాలేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.



# ఎన్నికల హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదు

## - కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిసీట్ విడుదల బిజెపి నాయకులు

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



ఎన్నికలలో 100రోజుల్లో 6గ్యారెంటలు ఏడాదిలో 66వాగ్దానాలుకు మ్యానిఫెస్టోలో హామీలను నెరవేరుస్తామని ప్రజల్లో మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను వంచించిందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ ఆరోపించారు.బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, నిజామాబాదు జిల్లా జక్రాన్ పల్లి లో ఎయిర్ పోర్టు నిర్మాణం చేస్తామని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. జక్రాన్పల్లిలో ఎయిర్ పోర్టు ఎందుకు మొదలు పెట్టడంలేదని అన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ అధికారంలోకి రాగానే తెరిపిస్తామని మాటిచ్చి ఇంత వరకు దాని ప్రస్తావన లేదని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో 2.75 లక్షల మంది రైతులు ఉండగా కేవలం 70వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రెండు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో సన్నధాన్యంతో పాటు అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ప్రకటించి కొంతమంది రైతులకు మాత్రమే వేయడం జరిగిందని ఆరోపించారు. రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 15వేల రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేశారన్నారు. రైతు కూలీలకు 12వేల సాయం ఏడాది అవుతున్న ఊసేలేదన్నారు. మహాలక్ష్మి - ఆడబిడ్డలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇవ్వలేదని,ఏడాదిలోనే రెండు లక్షల నియమాకాలు చేపడతామని చెప్పడం జరిగిందనీ ఒక్క నోటిఫికేషన్ ఇంతవరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు, 1తులం బంగారం ఎటు పోయిందన్నారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డే మోహన్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, గద్దె భూమన్న, ఇప్పకాయల కిషోర్, బద్దం కిషన్. స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## NASపరీక్షను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**సూర్య, బీర్కూర్.**



కిష్టాపూర్ పాఠశాలలో NAS-2024 పరీక్షను గురువారం రోజు నిర్వహించారు. మూడవ తరగతి మరియు ఆరవ తరగతి విద్యార్థులకు NAS-2024 లో భాగంగా విద్యార్థుల సామర్థ్యం పై ప్రశ్నావళి, ఉపాధ్యాయుల ప్రశ్నావళి, సమగ్ర సమాచారం పై జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు సన్ వే పాఠశాలలో పరీక్ష నిర్వహించారు. అలాగే పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లత , శేఖర్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అడవి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

### - ఎఫ్ ఆర్ వో వాసుదేవ్

**సూర్య, నాగిరెడ్డి పేట**



ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా మండలంలోని ధర్మారెడ్డి రిజర్వ్ ఫారెస్ట్ లో మండల అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం వన దర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు అడవి సంరక్షణ గూర్చి, వన్య ప్రాణుల సం రక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని సిద్దార్థ జూనియర్ కళాశాల విద్యార్థులకు ధర్మారెడ్డి అడవి ప్రాంతానికి తీసుకెళ్లి విద్యార్థులకు అడవి సంరక్షణ గూర్చి, అడవుల ప్రాముఖ్యత గురించి, అడవులకు నిప్పు పెట్టడంతో జరిగే అనర్థాల గురించి వాటి నివారణ చర్యల గురించి స్థానిక ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెట్లను నరకడం వల్ల జరిగే అనర్థాలు, మొక్కలు నాటే ప్రముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్ ఫారెస్ట్ బీట్ అధికారులు నవీన్ , సమ్రీన్, తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు

**సూర్య, రాజంపేట**



సోమారంపేటకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునావత్ రావుజి నాయక్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకొని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు బుధవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుమారుడు, కుమార్తెలకు భరోసా ఇచ్చి, కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉటుందని ధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ సెక్రటరీ పున్న రెడ్డి. కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్. బ్లాక్ అధ్యక్షులు గోనే శీను. గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి కుటుంబ సభ్యలను పరామర్శించారు..

## ఇసుక టిప్పర్ పట్టివేత

### - టిప్పర్ దృశ్యం

**సూర్య, రెంజల్ :**

అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నీలా శివారు వైపు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక టిప్పర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. తదుపరి చర్యలకై మైనింగ్ శాఖకు అప్పగించడం ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సాజిద్

### -1660 ఓట్లతో ఘనవిజయం

**సూర్య, లింగంపేట్**



జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా లింగంపేటకు చెందిన మహమ్మద్ సాజిద్ ఎన్నికయ్యారు. వివరాల్లోకి వెళితే యూత్ కాంగ్రెస్ తరపున ఇండియా లోని ఐదు రాష్ట్రాల్లో యువజన కాంగ్రెస్ ఎన్నిక ఆన్లైన్ లో జరిగింది. అందులో కామారెడ్డి జిల్లా తరపున ఎని మిది మంది పాల్గొని ఎన్నిక కాగా అందులో లింగంపేట్ మండల కేంద్రా నికి చెందిన మహమ్మద్ సాజిత్ కు 1660 భారీ మెజార్టీతో కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సాజిద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆయనను అభినందించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పలువురు నాయకులు జిల్లా నాయకులు సాజిత్ గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాజిత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడంపై ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల సంఘ సమావేశం..

**సూర్య, రాజంపేట**



ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. 2019, 2021. 2024 సంవత్సరాల్లో లింగంపల్లి దేవయ్య ను మూడు సార్లు మండల అధ్యక్షుడిగా ఎన్నిక య్యారు.దేవయ్య వైద్య రంగంలో సంఘ సేవలో చేసిన కృషి, ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, ఆయనను మరోసారి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.సమావేశంలో వక్తలు దేవయ్య సేవలను ప్రశంసిస్తూ, సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. అలాగే, ఆయన కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలందిస్తున్నారని గురుచేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్, శంకర్, కొగారి పుట్టు సిద్దరాయలు, సత్యనారాయణ (జిల్లా ఉపాధ్యక్షులు), తుమ్ము సూర్య (సలహాదారులు), పరమేశ్వర్, పాల్గొన్నారు.కొత్త బాధ్యతలపై దేవయ్యకు అభినందనలు తెలియజేశారు. జిల్లా, మండల స్థాయిలో సంఘం నిర్వహించిన కార్యక్రమాలు, సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని వెలుగులోకి తీసుకువచ్చారు. సంఘం అభివృద్ధి కోసం మరింత కృషి చేయాల్సిన అవసరాన్ని అందరూ ప్రస్తావించారు..

## 6అబద్ధాలు 66 మోసాలపై చార్జిషీట్ విడుదల..

**సూర్య, రాజంపేట**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6అబద్ధాలు 66 మోసాలపైచార్జిషీట్ విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుస సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని బి ఆర్ ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో కాంగ్రెస్ కి ఓటు వేస్తే అంతకు మించి ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి 6 అబద్ధాలు- 66 మోసాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ యేటు పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు భరోసా సరిగా రాలేదని యసంగి పంటకి రైతు భరోసా, కౌలు రైతులకు భరోసా ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తా అన్న 2500, చదువుకున్న విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్మి కింద తులం బంగారం ఏమైనట్టు అని ప్రశ్నించారు. గృహజ్యోతి అమలు సరిగ్గా లేదని చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కొత్తగా ఒక్క పించన్ , రేషన్ కార్డు మంజూరు చేయలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఇస్తా అన్న 4000 నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిషన్ గౌడ్. వంశీ.నరేష్.కళ్యాణ్..రవి చంద్ర గౌడ్.శ్రీనివాస్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ నరేష్ నాయక్. కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీరామ్ వెంకటేష్ ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండల కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగపు అధ్యక్షునిగా శ్రీరామ్ వెంకటేష్ ఎన్నికయ్యాడు.గత సెప్టెంబర్ నెలలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్స్ లో పోటీ చేసిన శ్రీరామ్ వెంకటేష్ విజయం సాధించాడు. ఈ మేరకు బుధవారం ఫలితాలను ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో మండలంలో యూత్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఈ సందర్భంగా తన గెలుపు నాకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## అమ్మ నాన్నల అనాధ సేవ ట్రస్టుకు విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

**సూర్య, ఎల్లారెడ్డి,**



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోనీ అన్న సాగర్ కాలనీలో ఉన్న అమ్మ నాన్నల అనాధ సేవ ట్రస్ట్ సంస్థకు బుధవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో విరాళం అందజేశారు. మానవసేవే మాధవసేవ. అమ్మ నాన్నలకు మించిన దైవం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వాలంటీర్స్, శ్రీరామ్, రమేష్,ప్రకాష్, మహేష్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని మాచాపూర్ గ్రామానికి చెందిన బైరం ప్రేమ పెద్ద కూతురు అయిన బైరం వందన గత మూడు సంవత్సరాల నుండి కామారెడ్డిలో శిశురక్ష చిన్న పిల్లల దవాఖానాలో పని చేస్తుంది. వందనకి గత రెండు నెలల క్రితం నాగిరెడ్డిపేట్ మండలం రామక్కపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో నిశ్చితార్థం జరిగిందని ఈ నెల 2 న సోమవారం సాయంత్రం 5 గంటలకు వందన పెళ్లి డ్రెస్సులు కొనుక్కుంటానని, అక్కడి నుండే డ్యూటీకి వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్ళింది మొన్న మంగళవారం కుటుంబ సభ్యులు పెళ్లి పనుల కోసం కామారెడ్డికి వెళ్ళినారు. అక్కడ హాస్పిటల్లో పనిచేస్తున్న వందనను కలుద్దామని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్ళగా వందన ఇక్కడికి రాలేదు అని సిబ్బంది చెప్పడంతో చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించకపోవడంతో బుధ వారం, పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు దాంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు

# ఉచిత ప్రయాణం కల్పించారు, బస్సుల సంఖ్య తగ్గించారు

## - ఆర్టీసీ బస్సుల




**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్త్రీలకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం ప్రారంభించడం హర్షనీయమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం బస్సులను తగ్గించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిజామాబాదు బస్ డిపో -1 ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఆర్టీసీ ఆర్ ఎం జ్యోత్స్నకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ పథకానికి మహిళల నుండి మంచి స్పందన వచ్చిందనీ, ప్రయాణికుల రద్దీ పెరుగుతూ వుంటే, ప్రభుత్వం బస్సుల సంఖ్య తగ్గిస్తుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని ప్రకటించి, రాష్ట్ర వ్యాపితంగా ఇటీవల 3వేల బస్సులు తగ్గించడం ప్రభుత్వ కుట్రపూరిత చర్యగా ఆయన పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం హక్కు తప్ప, భిక్ష కాదని గుర్తించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే చాలా బస్సులు పాతబడి, నిరంతరం రిపేర్లకు గురవుతున్నాయనీ, అదనపు బస్సులు పెంచాల్సిన సమయంలో తగ్గించడం వలన బస్సుల్లో ప్రయాణికులు కిక్కిరిసి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వెల్లడించారు. బస్ స్టాండ్లల్లో బస్సులు ఆగక, ఆగినా ఎక్కలేక ప్రయాణికులు సతమతమవుతున్నారని అన్నారు. ఈ పరిస్థితి ఒక చేత్తో రాయితీ ఇచ్చి, మరొక చేత్తో నష్టం చేసేలా కనబడుతుందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా మన జిల్లాలో వున్న బస్ స్టేషన్లల్లో కనీస మౌలిక సౌకర్యాలు కరువయ్యా యనీ ఆరోపించారు. స్వచ్ఛమైన తాగునీరు, మలమూత్రశాలలు పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాని కిగురవుతున్నారన్నారు. ఆర్టీసీ పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని, బస్సుల సంఖ్య పెంచాలని, ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, సహాయ కార్య దర్శి సాయన్న, నగర కార్యదర్శి ఎం.సుధాకర్ జిల్లా నాయకులు కే.గంగాధర్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్ పీ.వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబ వివిధ ప్రజా సంఘాల నాయకులు మోహన్, సాయి రెడ్డి, అమూల్య, లలిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న సునీల్ కుమార్

**సూర్య, భీమ్‌గల్**



ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు.బుధవారం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరకాలంలో ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు.గత ప్రభుత్వం రూ. 7లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచిందని అన్నారు.నూతన ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవస్థని మెరుగుపరుస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం 2లక్షల రుణమాఫీ చేశామని ఇంకా మిగిలిన రెండు లక్షల పైబిలుకు రుణాలను ప్రజా ప్రభుత్వం త్వరలోనే మాఫీ చేస్తుందని తెలిపారు.వరి పంటకు 500 బోనస్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించిందని అన్నారు. అలాగే 200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసి సిఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే ముచ్కూర్ గ్రామానికి దాదాపు 65 లక్షల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని,ముచ్కూర్ గ్రామ మహిళల కోరిక మేరకు బతుకమ్మ ఘాటును నిర్మించామని అన్నారు.రానున్న నాలుగేళ్లలో ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని అన్నారు.అనంతరం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల తల్లి దండ్రులకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్**

**సూర్య ,లింగంపేట్**



కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడ బిడ్డల తల్లి దండ్రులకు అండగా నిలుస్తుందని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అన్నారు.బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం మండలంలోని కొండాపూర్, ముంబాజీపేట్, జల్దిపల్లి, రాంపూర్, మెంగారం,బోనాల్,లింగంపేట్ గ్రామాల్లో 21 మంది లబ్దిదారులకు 24 లక్షల 36 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, మనిగిరి నాగరాజు,కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్,మండల యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూల్ సింగ్, గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ యూత్,రెంజల్ మండలం యూత్ అధ్యక్షులు ఎన్నిక

**సూర్య రెంజల్**



రెంజల్ మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన కార్తీక్ యాదవ్ తెలంగాణ లో జరి గిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా 1434 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రెంజల్ మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన గైని కిరణ్ 808 ఓట్లతో మెజార్టీని సాధించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం వారి కార్యకర్త ఒండి సైనికుల్లా పనిచేసే విజయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బోధన్ నియోజకవర్గ మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో తన ఎన్నికలలో తన విజయం కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటాము.నాయకులతో పాటు కలిసి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలతో పాటు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు.తన ఎన్నికల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి షబ్బీర్ అలీ ఫౌండేషన్ చేయూత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన రామగుల్లా దయాకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకన్నగారి బాగారెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా తక్షణ సహాయం కింద 5 వేల రూపాయల నగదును బాగారెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిద్దిరాములు, తుడుంజీవన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు

## మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా చిన్నదొడ్డి ప్రవీణ్

**సూర్య- నవీపేట్**



మండల యూత్ కాంగ్రెస్ ఓటింగ్ ప్రక్రియను ఆగస్టు, సెప్టెంబర్ నెలలో ఆన్లైన్ లో 18 నుండి 35 సంవత్సరాల వయసు గల యువత ఓటింగ్ లో పాల్గొనగా ఆరుగురు పోటీ పడ్డారు. ఈ రోజు ఓట్ల లెక్కింపు నిర్వహించగా ప్రవీణ్ అత్యధిక ఓట్ల (607)తో విజయం సాధించాడు. మోహన్ 462 ఓట్లు రాగా మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.మిగతా ముగ్గురిని మండల కార్యదర్శిగా ఎంపిక చేశారు .ప్రవీణ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి యువతను పార్టీకి మరింత చేరువ చేస్తానని అన్నారు.

## విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థిని విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజం నుండి మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కృషి చేయాలని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సౌత్ క్యాంపస్ లో మాదక ద్రవ్యాలపై,మాదక ద్రవ్యాల నిర్మూలనా సంస్థ వారు ముద్రించిన పోస్టర్ లను ఆవిష్కరించి మాట్లాడారు.డ్రగ్స్ వినియోగంతో శారీరకంగా,మానసికంగా ,ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. భారత దేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి,ఎన్ ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ అంజయ్య, డాక్టర్ హరిత,హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత,ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, ఏపీఆర్ఓ సరిత పిట్ల, అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ లలిత, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం

**సూర్య కమ్మర్పల్లి**



ప్రజాపాలన విజయోత్సవాల్లో సందర్భంగా కమ్మర్పల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున అటవీ శాఖ రేంజ్ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా శ్రీ విద్యా సాయి హై స్కూల్ పిల్లలను అటవీ దర్శిని కార్యక్రమానికి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వన్యప్రాణాల సంరక్షణ మరియు ఇతర విషయాల పైన అవగా హన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రేంజ్ ఆఫీసర్ బి. రవీందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది మహేందర్, బాపూరావు, భూమయ్య మరియు బీట్ ఆఫీసర్లు ఇతరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు సూర్య ఆరోగ్య సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను 365 నిర్వహించగా 40 మందికి దృష్టిలోపం ఉన్నట్లు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని సూర్య ఆరోగ్య సంస్థ నిర్వాణ అధికారి రాజేందర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, కోఆర్డినేటర్ వినోద్ కుమార్, సంస్థ ప్రతినిధి రజిత, సమీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్ పై గ్రంథాలయంలో అవగాహన సదస్సు సైబర్ క్రైమ్ ఇన్చార్జిపి సి ప్రవీణ్

**సూర్య కామారెడ్డి**



బుధవారం రోజున నాడు సైబర్ జాగృత దివాస్ సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం డిస్ట్రిక్ట్ లైబ్రరీ , కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1.OLX మోసాలు 2.సమగ్ర కుటుంబ సర్వే సంబంధించిన సమాచారం గురించి అడిగి నట్లు ఫోన్ చేసి మోసం చేయడం 4. APK ఫైళ్లు 5. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ 6. డిజిటల్ అరెస్టుల కుంభకోణాలు 7.ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు 8. డైల్ 1930 ప్రాముఖ్యత 9. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం సీజ్

**సూర్య కామారెడ్డి**



జిల్లాలో ఇప్పటికే పిడిఎఫ్ బియ్యం పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్న సమయంలో బియ్యం నిల్వలు ఉంచి వాటిని బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారు. బుధవారం రోజున రెవెన్యూ విజిలెన్స్ అధికారి కిష్టయ్య ఆధ్వర్యంలో 3.80 క్వింటాల్ల పిడిఎస్ బియ్యన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో పోలీసు పోలీసు అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు అధికారి కిష్టయ్య తెలిపారు.